# దొంతికుంట'కు ఐదు కోట్ల గ్రహణం..! కాంట్రాక్టరే పాలకుడు.. అధికారులే సేవకులు!

**అశ్వారావుపేట చెరువు సుందరీకరణలో 'సౌందర్యం' కరవు.. 'నాణ్యత' మృగ్యం!**










అశ్వారావుపేట జూన్ 14 ప్రభాత సూర్యుడు కాగితాలపై ఐదు కోట్ల రూపాయల భారీ నిధులు.. క్షేత్రస్థాయిలో చూస్తే నాసిరకం పనుల తంతు! అశ్వారావుపేట పట్టణంలో మణిహారంగా మారాల్సిన 'దొంతికుంట చెరువు' పనుల తీరిది. చెరువును పర్యాటక కేంద్రంగా మారుస్తామని పాలకులు ప్రగల్భాలు పలికినా, క్షేత్రస్థాయిలో కాంట్రాక్టర్ ఇస్తారాజ్యం చూస్తుంటే ఆ 5 కోట్లు చెరువు పాలవుతున్నాయనే అనుమానం రాక మానదు. కంటికి కనిపించే అవినీతి జరుగుతున్నా అధికారులు కళ్ళు మూసుకోవడం వెనుక ఉన్న 'రహస్యం' ఏంటోనని స్థానికులు ముక్కున వేలేసుకుంటున్నారు. చెరువు కట్టను పటిష్టం చేయాలనే నిబంధనను కాంట్రాక్టర్ గాలికొదిలేశారు. కట్టపై నాణ్యత లేని నల్లమట్టి, బురదను తెచ్చి ఇష్టమొచ్చినట్టు కుప్పలుగా పోశారు. శాస్త్రీయంగా రోలర్లతో తొక్కించి, కట్టను గట్టిపరచాల్సిన ప్రాథమిక సూత్రాన్ని ఇక్కడ పూర్తిగా విస్మరించారు. రాబోయే వర్షాకాలంలో ఈ మట్టి కాస్తా కరిగి మళ్లీ చెరువులోనే పడటం ఖాయంగా కనిపిస్తోంది. అంటే, ప్రజాధనంతో తవ్విన మట్టి.. మళ్లీ ప్రజాధనంతోనే పూడుకుపోబోతోందన్నమాట! గుర్రపుడెక్క తొలగింపు శూన్యం.. పూడికతీత అంతంత మాత్రమే! ఐదు కోట్ల నిధుల్లో మేజర్ వాటా చెరువు పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపునకే కేటాయించారు. చెరువు నిండా ఇంకా గుర్రపుడెక్క పచ్చటి తివాచీ పరిచినట్లే ఉంది. కేవలం ఒడ్డున ఉన్న కొద్దిపాటి భాగాన్ని జేసీబీలతో కెలికి, ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తూ భారీగా పనులు చేస్తున్నట్లు బిల్లులు గుంజేందుకు కాంట్రాక్టర్ రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇరిగేషన్, ఇంజనీరింగ్ నిపుణులు ఏరీ? అధికారుల అండదండలు ఎవరికి సాధారణంగా ఇంత పెద్ద మొత్తంలో పనులు జరుగుతున్నప్పుడు ప్రతీ అడుగులోనూ నీటిపారుదల శాఖ ఇంజనీర్ల పర్యవేక్షణ ఉండాలి. కానీ, దొంతికుంట వద్ద ఒక్క అధికారి కూడా నాణ్యతను పరిశీలించిన పాపాన పోలేదు. కాంట్రాక్టర్ ఏం చెబితే అదే వేదం, ఎలా తవ్వితే అదే చట్టం అన్నట్టుగా ఇక్కడ వ్యవహారం నడుస్తోంది. అధికారుల ఈ మౌనం వెనుక భారీగా 'మామూళ్ల' పంపిణీ జరిగిందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. "ఐదు కోట్లు అంటే సామాన్యమైన విషయం కాదు. మా ఊరి చెరువును ఇంత దారుణంగా నాశనం చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు? కాంట్రాక్టర్ జేబులు నింపడానికే ఈ నిధులు కేటాయించారా" అని అశ్వారావుపేట ప్రజలు బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు బయటకు వచ్చి, దొంతికుంట పనులపై క్షేత్రస్థాయి విచారణ జరపాలి. నాణ్యత లేని పనులను నిలిపివేసి, నిబంధనల ప్రకారం పనులు జరిగేలా చూడాలి. లేనిపక్షంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన అధికారులను, కాంట్రాక్టర్‌ను ప్రజలు నిలదీయడం ఖాయం!

## కొత్త మార్కెట్ కు మాజీ శాసనసభ్యుడు కుంజా బుజ్జి పేరు పెట్టాలి తీర్మానం..

భద్రాచలం జూన్ 13 ప్రభాత సూర్యుడు భద్రాచలం పట్టణంలోని ఉన్న కొత్త మార్కెట్ కు భద్రాచలం మాజీ గౌరవ శాసనసభ్యులు కీర్తిశేషులు కుంజా బొజ్జి పేరు పెట్టాలని తీర్మానం చేసి భద్రాచలం గౌరవ శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు కి అందజేసిన



భద్రాచలం ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు. బి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కొత్త మార్కెట్ ను ఇంటిగ్రేటెడ్ మార్కెట్ గా తయారు చేస్తున్న సందర్భంగా మార్కెట్ కు కుంజా బొజ్జి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కి పేరు పెట్టాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని కలిసి వినతిపత్రం అందజేశారు

## లక్డారం దళిత రైతులకు న్యాయం చేయాలి: మెట్టు శ్రీధర్

**నోటీసులు, సరైన పరిహారం లేకుండా అసైన్డ్ భూముల స్వాధీనం బాధాకరం బాధిత రైతుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటాం: తెలంగాణ యువజన సంఘాల సమితి**



పటాన్‌చెరు (లక్డారం), జూన్ 13 ప్రభాత సూర్యుడు సంగారెడ్డి జిల్లా ప్రతినిధి లక్డారం గ్రామ పరిధిలోని సర్వే నెం. 498లో గల 21 ఎకరాల 31 గుంటల అసైన్డ్ భూమిని సాగు చేసుకుంటున్న దళిత రైతులకు ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు న్యాయం చేయాలని నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్టు శ్రీధర్ శనివారం బాధిత రైతులతో కలిసి భూములను సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా పేద దళిత రైతులు ఈ భూమిని సాగు చేస్తూ తమ కుటుంబాల జీవనాధారంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల సంక్షేమం కోసం అవసరమే అయినప్పటికీ, వాటి అమలులో పేద రైతుల జీవనోపాధి దెబ్బతినకుండా ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎస్టీపీ వంటి ప్రజాప్రయోజన ప్రాజెక్టుల ఏర్పాటును వ్యతిరేకించడం లేదని, అయితే భూములు కోల్పోతున్న రైతులకు చట్టబద్ధంగా న్యాయం జరగడం, తగిన పరిహారం లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు బాధిత రైతుల పరిస్థితిని పునఃసమీక్షించి, వారితో చర్చించి న్యాయబద్ధమైన పరిష్కారం చూపాలని కోరారు. ఎస్సీ రైతుల హక్కులు మరియు జీవనాధార పరిరక్షణ కోసం తెలంగాణ యువజన సంఘాల సమితి మరియు నవభారత్ నిర్మాణ్ యువసేన ఎల్లప్పుడూ వారి పక్షాన నిలుస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, వీరేషం, నాగరాజు స్థానిక నాయకులు, బాధిత రైతులు, గ్రామ పెద్దలు మరియు యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.ః

## బాసర ట్రిపుల్ ఐటీలో మెరిసిన ఎక్సలెంట్ విద్యార్థులు

**- మాకు మేమే సాటి మాకు లేరు ఎవరు పోటీ...**
**- పోటీ పరీక్షలలో ముందువరుసలో ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థులు...**
**- మొన్న పాలిసెట్లో 72వ స్టేట్ ర్యాంక్ సాధించిన త్రిశాంత్...**
**- నేడు ట్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన డి. షణ్ముఖ ప్రియా..**
**- విద్యార్థినిని సత్కరించి అభినందనలు తెలిపిన చైర్మన్ యూసఫ్ షరీఫ్...**



పినపాక, జూన్ 13 ప్రభాత సూర్యుడు కృషితో నాస్తి దుర్భిక్షం అన్నట్లుగా.. విద్యార్థి పట్టుదల ఉపాధ్యాయుడి నాణ్యమైన బోధన ఈ రెండు కలిసిన వేళ లక్ష్యం తమ చెంతకు చేరుతుంది. దీనికి నిదర్శనమే ఎక్సలెంట్ భాషా హై స్కూల్ వ ప్రతి పోటీ పరీక్ష లోను మాకు మేమే సాటి మాకు లేరు ఎవరు పోటీ అని విజయాలను తమ ఖాతాలో వేసుకుంటున్న ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థులు. మొన్నటికి మొన్న పాలిసెట్లో త్రిశాంత్ స్టేట్ 72వ ర్యాంకు సాధించిన విషయం మరువక ముందే నేడు వెలువడిన ట్రిబుల్ ఐటీ ఫలితాల్లో ఆర్ జి యు కె టి బాసరలో సీటు సాధించిన డి షణ్ముఖ ప్రియ. ఆమెను అభినందించి ఘనంగా సత్కరించిన ఎక్సలెంట్ భాషా హై స్కూల్ చైర్మన్ యూసఫ్ షరీఫ్, డైరెక్టర్స్ ఖాదర్, గబ్బర్, బండారు నరేంద్ర, ముక్కు వెంకట నర్సారెడ్డి , ప్రిన్సిపల్ అంకం సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాసర ట్రిబుల్ ఐటీ లో సీటు కోసం రాష్ట్రం నలుమూలల నుండి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు వేల సంఖ్యలో పోటీ పడుతుంటారు. కారణం ఒక్కసారి ఇందులో సీటు సాధిస్తే ఆరు సంవత్సరాల ఇంజనీరింగ్ విద్యాభ్యాసం పూర్తిచేసుకుని ఉద్యోగం సాధించే బయటికి వస్తారు అనేది అక్షర సత్యం. పినపాక మారుమూల ప్రాంతంలో బట్టి విధానానికి స్వస్తి పలుకుతూ ఎక్సలెంట్ భాషా హై స్కూల్ యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ చూపి విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు అనడానికి పోటీ పరీక్షల్లో వరస ఫలితాలే నిదర్శనం అనడంలో అతిశయోక్తి లేదు అని అన్నారు. ప్రతి పోటీ పరీక్షలో తమ విద్యార్థులను ముందు వరుసలో నిలబెడుతున్న ఎక్సలెంట్ భాషా హై స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులపై తల్లిదండ్రులు, పలువురు విద్యావంతులు ప్రశంసలజల్లు కురిపిస్తున్నారు.

## శాంతినగర్ హనుమాన్ దేవాలయంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పృథ్వీరాజ్

జూన్ (13) ప్రభాత సూర్యుడు చెరువు, జిల్లా ప్రతినిధి: ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీర్వాదాలు పొందారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు సేవలందించారు ఈ సందర్భంగా ఆధ్యాత్మికతతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలతో మమేకమవుతున్న మాద్రి పృథ్వీరాజ్ని సేవాభావాన్ని భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాయికాడి విజయ్, జేఏసీ చైర్మన్ వంగరి అశోక్, ఎల్లారెడ్డి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డిలో విద్యుత్ షాక్ తో లైన్ మెన్ మృతి



జూన్ (13) ప్రభాత సూర్యుడు సంగారెడ్డి మండలం ఇరికిపల్లిలో విద్యుత్ షాక్ తో లైన్మెన్ మృతి చెందాడు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో ట్రాన్స్ఫార్మర్ వద్ద మనమతులు చేస్తుండగా లైన్ మెన్ రంజిత్ విద్యుత్ షాక్ గురై అక్కడే మృతి చెందాడు! సమాచారం అందుకున్న సంగారెడ్డి రూరల్ పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## వర్షంలోనూ ప్రజాసేవలో సైబరాబాద్ పోలీసులు

**ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు సహాయం, అత్యవసర సేవల్లో అప్రమత్తంగా పోలీసు యంత్రాంగం**







సైబరాబాద్, జూన్ 13 ప్రభాత సూర్యుడు సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ విభాగాలకు చెందిన పోలీసులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రధాన కూడళ్లు, ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలు, నీరు నిలిచే ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి వాహనాల రాకపోకలను నియంత్రిస్తున్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటూ వాహనదారులకు అవసరమైన సూచనలు చేస్తున్నారు. అదే విధంగా లా అండ్ ఆర్డర్ సిబ్బంది వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. నీటితో నిండిన ప్రాంతాలు, ప్రమాదకర ప్రదేశాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. వర్షాల ప్రభావంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అన్ని పోలీస్ స్టేషన్లు, విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని అధికారులు తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా సిబ్బంది నిరంతరం సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణిస్తూ ట్రాఫిక్ పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని సైబరాబాద్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం అవసరమైతే వెంటనే సంప్రదించాలని సూచించారు.

## నూతన సీఐ నరసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఆర్టీఏ సభ్యుడు జైపాల్‌రెడ్డి

శామీర్‌పేట్, ప్రభాత సూర్యుడు శామీర్‌పేట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నరసింహారెడ్డిని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆర్టీఏ సభ్యుడు జైపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సీఐ నరసింహారెడ్డిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శామీర్‌పేట్ ప్రాంత ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి సమర్థవంతంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని కోరుతూ తమ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పి. బాలేష్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వై. శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ యాదగిరి, మాజీ వార్డు సభ్యుడు ఎస్. ఆనంద్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ఆర్. శ్రీనివాస్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కె. రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## జిన్నారం :'అమ్మ ప్రేమిస్తుంది- చెట్టు నీడనిస్తుంది'

ప్రభాత సూర్యుడు హైదరాబాద్ రవీంద్రభారతిలో శనివారం నాడు అక్కి నరసింహులు గౌడ్ రచించిన బాల రామాయణం పుస్తకావిష్కరణ సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో కొడకంచి గ్రామ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కవి మొగలిమాల పాల్గొన్నారు " అమ్మ ప్రేమిస్తుంది -చెట్టు నీడనిస్తుంది" అనే శీర్షికతో పద్య కవిత వినిపించి ప్రశంసాలు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధా కుసుమ, డాక్టర్ శాంతిశ్రీ చేతుల మీదుగా ఘన సన్మానం పొందారు



# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనది... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

## జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను అందజేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూన్ 13ప్రభాత సూర్యుడుప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, జిల్లాలో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూడటమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ లో జర్నలిస్టులకు మంజూరై ప్రింట్ అయిన అక్రిడిటేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అందజేశారు. అంతకుముందు మీడియా ప్రతినిధులతో ప్రత్యేక ఇంటరాక్షన్ నిర్వహించి ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం, ప్రత్యామ్నాయ పంటల సాగు తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 24 సంవత్సరాల తర్వాత ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. 2002 నాటి ఓటరు జాబితాతో ప్రస్తుత ఓటరు జాబితాను మ్యాపింగ్ చేయగా జిల్లాలో సుమారు 80 శాతం ఓటర్లు లింక్ అయ్యారని తెలిపారు. ఈ మ్యాపింగ్‌లో సుమారు 30 శాతం అనామలీలు గుర్తించబడగా, వాటన్నింటినీ క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించి ధృవీకరిస్తామని చెప్పారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రతి ఓటరు నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను స్వీకరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ అయిన ఓటర్లు కూడా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని సూచించారు. ఫారం సమర్పించని పక్షంలో ఓటరు హక్కు కోల్పోయే అవకాశం ఉండవచ్చని, అందు వల్ల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా బీఎల్‌వోకు ఫారం అందించాలని కోరారు. ఇంటి పేర్లు, తండ్రి–కొడుకు పేర్లలో పోలికలు, వయస్సు వ్యత్యాసాలు తక్కువగా ఉండటం, ఇతర వివరాల్లో తేడాలు వంటి కారణాలతో, పేర్లలో లోపాలు ఉన్నా, ఇంటి పేరు మారినా, వ్యక్తిగత వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నా అనామలీలుగా నమోదయ్యే అవకాశం ఉంటుందని చెప్పారు. ప్రతి బూత్ స్థాయి అధికారి తమ పోలింగ్ స్టేషన్ పరిధిలోని అనామలీల జాబితాను తీసుకొని సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. ప్రతి కేసును క్షేత్ర స్థాయిలో పరిశీలించి అవసరమైన పత్రాలు స్వీకరించి పరిష్కరించాలని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియను ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ ఆధారాలతో భద్రపరచాలని ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు.

మ్యాపింగ్ కాని ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారంతో పాటు ఎన్నికల సంఘం ఆమోదించిన 11 గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని తెలిపారు.

అన్‌మ్యాప్డ్ ఓటర్ల ప్రస్తుత నివాస స్థితి, గ్రామంలో ఉన్నారా లేదా, జీవించి ఉన్నారా, మరణించారా, శాశ్వతంగా వలస వెళ్లారా వంటి వివరాలను సేకరిస్తామని తెలిపారు. 1987 జూలై 1కు ముందు భారతదేశంలో జన్మించిన వారు తమ స్వీయ గుర్తింపు లేదా జనన ఆధార పత్రాలు సమర్పిస్తే సరిపోతుందని తెలిపారు. 1987 జూలై 1 నుంచి 2004 డిసెంబర్ 2 మధ్య జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి లేదా తల్లి ఎవరి అయినా ఒకరి జనన లేదా గుర్తింపు పత్రం సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. 2004 డిసెంబర్ 2 తర్వాత జన్మించిన వారు తమ పత్రాలతో పాటు తండ్రి, తల్లి ఇద్దరి పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.

భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం ప్రతి పౌరుడికి సమాన ఓటు హక్కు కల్పించడం భారతదేశ బలమన్నారు. ఓటు హక్కు విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని సూచించారు. ఈ సందర్భంగా రైతు అంశాలపై స్పందిస్తూ, ఈ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణాన్ని కొంత మేర తగ్గిస్తూ ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, ముఖ్యంగా కాలువల టెయిల్ ఎండ్ ప్రాంతాలు, బోర్‌వెల్ ఆధారిత గ్రామాల్లో ఈ ఏడాది వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. మీడియా ద్వారా ఇట్టి అంశాలపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బౌరంపేటలో సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన





**కోటి రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

దుండిగల్, జూన్ 13 ప్రభాత సూర్యుడుసీఎంసీ దుండిగల్ సర్కిల్ పరిధిలోని బౌరంపేట లహరి గ్రీన్ పార్క్‌లో సుమారు రూ. 1 కోటి వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే లహరి గ్రీన్ పార్క్ ప్రధాన రహదారి నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా విస్తరిస్తున్న పట్టణీకరణను దృష్టిలో ఉంచుకుని మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గత 12 ఏళ్లలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గంలోని ప్రతి ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా కృషి కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సునీతా మురళి యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, టెరా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వెలగపూడి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు మురళి, ప్రశాంత్, కాటం శ్రీనివాస్, నాయకులు ఎస్వీ సురేందర్‌రెడ్డి, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అబార్షన్ కేంద్రంపై పోలీసుల దాడి

**ఇద్దరు అరెస్ట్.. న్యాయమూర్తి ఎదుట హాజరు**

నాగోల్ -- ప్రభాత సూర్యుడు

నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జైపురి కాలనీలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఓ ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లో అక్రమంగా గర్భస్రావాలు (అబార్షన్లు) నిర్వహిస్తున్న వ్యవహారం పోలీసుల డెకాయ్ ఆపరేషన్‌లో వెలుగులోకి వచ్చింది. మహిళల ఆరోగ్యంతో పాటు వారి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే విధంగా ఎలాంటి వైద్య అర్హతలు, ప్రభుత్వ అనుమతులు లేకుండానే కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల వివరాల ప్రకారం, జైపురి కాలనీ రోడ్ నెం-2లో బండారు వెంకట లక్ష్మి "కేసరి ఫస్ట్ ఎయిడ్ సెంటర్" పేరుతో కేంద్రాన్ని నిర్వహిస్తోంది. అక్కడ అక్రమంగా అబార్షన్లు నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్‌వోటీ ఎల్‌బీనగర్ బృందం, నాగోల్ పోలీసులు సంయుక్తంగా డెకాయ్ ఆపరేషన్ చేపట్టారు. గర్భిణీ మహిళగా ఓ మహిళా కానిస్టేబుల్‌ను కేంద్రానికి పంపగా, అక్కడ ఉన్న వీర రేవతి (50) ఎలాంటి వైద్య అర్హతలు లేకుండానే గర్భస్రావం చేసేందుకు ముందుకు వచ్చినట్లు గుర్తించారు. ఈ క్రమంలో మహిళా కానిస్టేబుల్ నుంచి రూ. 10 వేల నగదు తీసుకుని అబార్షన్‌కు సిద్ధమవుతుండగా పోలీసులు దాడి చేసి వ్యవహారాన్ని బట్టబయలు చేశారు. సెంటర్‌లోని రికార్డులు, మందులు, వైద్య పరికరాలు తదితర ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనుమతులు లేకుండా వైద్య సేవలు అందించడం, అక్రమ గర్భస్రావాలు నిర్వహించడం, సంబంధిత చట్టాలను ఉల్లంఘించడం వంటి ఆరోపణలపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో బండారు వెంకట లక్ష్మి, వీర రేవతిని అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచినట్లు నాగోల్ ఇన్‌స్పెక్టర్ మక్బుల్ జానీ తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. అనుమతులు పొందిన ఆసుపత్రులు, అర్హత కలిగిన వైద్యుల వద్ద మాత్రమే వైద్య సేవలు పొందాలని, ఇలాంటి అనధికారిక కేంద్రాలను ఆశ్రయించి ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని పోలీసులు ప్రజలకు సూచించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.




# మల్లారెడ్డి యూనివర్సిటీలో ఎంఆర్ హబ్ స్టార్టప్--2026 ప్రారంభం

**ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి**







మేడ్చల్, జూన్ 13 ప్రభాత సూర్యుడు మేడ్చల్ నియోజకవర్గం గుండ్లపోచంపల్లి మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించిన ఎంఆర్ హబ్ స్టార్టప్--2026 ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లారెడ్డి, యువతలో వినూత్న ఆలోచనలు, సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో స్టార్టప్‌ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను సృజనాత్మక దిశగా మలుచుకుని స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవాలని సూచించారు. మల్లారెడ్డి యూనివర్సిటీ విద్య, పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణలకు వేదికగా నిలుస్తోందని, యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి డయల్ యువర్ కాల్

**పాల్గొననున్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.**

సింగరేణి జూన్ 13 ప్రభాత సూర్యుడు వైరా ఎమ్మెల్యే బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి రాందాస్ నాయక్ జూన్ 14న డయల్ యువర్ కాల్ వై టు న్యూస్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నారు. వైరా నియోజకవర్గ సమస్యల పరిష్కారం అనునిత్యం ప్రజల మధ్య అంటూ సమస్యలు తన చెవిలో పడితే తక్షణమే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించే నాయకుడు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సమస్యలు పరిష్కారం కోసం 14వ తేదీన 11 గంటల నుండి 12 గంటల వరకు అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని నియోజకవర్గ పరిధిలోని సింగరేణి మండల గ్రామ ప్రజలు సమస్యల పరిష్కారం కోసం అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో ప్రజలు 852091 4577 ద్వారా సమస్యలు పరిష్కరించుకోవచ్చు.

# ప్రజలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఆపరేషన్ క్లీన్ స్వీప్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నాం- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ



ప్రభాత సూర్యుడు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్...ప్రజలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఆపరేషన్ క్లీన్ స్వీప్ ను విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియు విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జి.లక్ష్మీశా అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆధ్వర్యంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం శనివారం ఉదయం బర్మ్ పార్క్, భవానిపురంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశా, డైరెక్టర్ ఆయుష్ గోపాలకృష్ణ రోనంకి, జాయింట్ కలెక్టర్ఇలేకియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని విజయవంతంగా గత నాలుగు వారాలుగా నిర్వహిస్తున్నామని, ఒకవైపు యోగాంధ్రతో శరీరాన్ని మనసుని ఆరోగ్యంగా ఉంచుకుంటూ మరోవైపు ఆపరేషన్ క్లీన్ స్వీప్ తో నగరాన్ని పరిశుభ్రపరుస్తున్నామని అన్నారు. అందులో ముఖ్య పాత్రులైన పారిశుద్ధ్య కార్మికులు, వారు కేవలం కార్మికులు మాత్రమే కాదు దైవికులతో సమానమని అన్నారు. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని గత నాలుగు వారాలపాటుగా ప్రతి ఒక్క వారం ప్రత్యేకమైన అంశాలతోవిజయవంతంగా నిర్వహిస్తున్నామని అన్నారు.

# కారేపల్లి పాలకవర్గం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ.

**ఉపాధి కూలీలకు మజ్జిగ అందిస్తున్న సర్పంచ్, ఉప సర్పంచ్.**

సింగరేణి జూన్ 13ప్రభాత సూర్యుడుకారేపల్లి గ్రామపంచాయతీలో పెద్ద చెరువు వద్ద ఉపాధి హామీ పనులు జరుగుతుండగా శనివారం కారేపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి గ్రామ సర్పంచ్ మేదరి టోనీ, ఉప సర్పంచ్ భాగ్యలక్ష్మి, వార్డు నెంబర్స్ పాల్గొని ప్రతి ఒక్క ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిగిన ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ పాలకవర్గం ఆధ్వర్యంలో చేయడం జరిగిందని, ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ ప్రజలు ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్ సాయమ్మ మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉండడంతో ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ చేయడం పట్ల సర్పంచ్, ఉప సర్పంచ్ పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.






## ట్రోలర్స్ కి బుట్ట బొమ్మ

## ఊహించని కౌంటర్.. ఎక్స్పెక్ట్ చేయని కామెంట్స్!

పూజా హెగ్డే తనపై వస్తున్న నెగెటివిటీకి చెక్ పెడుతూ ప్రాక్టికల్‌గా మాట్లాడింది. "నాకు ఇన్‌స్టాగ్రామ్, ఇతర అకౌంట్లలో 30 మిలియన్ల కంటే ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్నారు బుట్టబొమ్మ పూజా హెగ్డే గత కొంతకాలంగా బాక్సాఫీస్ వద్ద సరైన సక్సెస్ లేక ఇబ్బంది పడుతోంది. ఈ క్రమంలోనే కొందరు నెటిజన్లు ఆమెను టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో విపరీతంగా ట్రోల్స్ చేస్తున్నారు. ఇప్పటివరకు వీటిపై సైలెంట్‌గా ఉన్న పూజ, తాజాగా గట్టిగా నోరు విప్పింది. సోషల్ మీడియాలో ఉండే ఫాలోయింగ్‌కు, సినిమాల కలెక్షన్లకు అస్సలు సంబంధం ఉండదని, అక్కడ వచ్చే నంబర్లు బాక్సాఫీస్ హిట్‌లను డిసైడ్ చేయలేవంటూ ట్రోలర్లకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ప్రస్తుతం ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు నెట్టింట ఫుల్ వైరల్ అవుతున్నాయి.



సోషల్ మీడియా క్రేజ్ వేరు.. సినిమా హిట్ వేరు: పూజా హెగ్డే తనపై వస్తున్న నెగెటివిటీకి చెక్ పెడుతూ ప్రాక్టికల్‌గా మాట్లాడింది. "నాకు ఇన్‌స్టాగ్రామ్, ఇతర అకౌంట్లలో 30 మిలియన్ల కంటే ఎక్కువ మంది ఫాలోవర్లు ఉన్నారు. అంత మాత్రాన నా సినిమా రిలీజ్ అయినప్పుడు థియేటర్లలో 30 కోట్ల టికెట్లు అమ్ముడవుతాయని అనుకోవడం తప్పు. సోషల్ మీడియా ఫాలోయింగ్ అనేది కేవలం ఒక నంబర్ మాత్రమే. అది ఎప్పటికీ ఒక సినిమా సక్సెస్‌ను మార్చలేదు" అని పూజ క్లారిటీ ఇచ్చింది. నిజమైన సూపర్ స్టార్లు వారే: ఇండస్ట్రీలోని అసలైన స్టార్‌డమ్ గురించి పూజ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "సినిమా ఇండస్ట్రీలో కొంతమంది నటులకు సోషల్ మీడియాలో కేవలం 5 మిలియన్ల మంది ఫాలోవర్లే ఉండొచ్చు. కానీ థియేటర్లలో వారి సినిమాలకు ఉండే క్రేజ్ నెక్స్ట్ లెవల్లో ఉంటుంది. ఇక బాక్సాఫీస్ దగ్గర వందల కోట్లు వసూలు చేస్తారు. వారే నిజమైన సూపర్ స్టార్లు. సినిమాలకు కలెక్షన్లు ముఖ్యమే కానీ, ఇలాంటి ట్రోల్స్ కాదు" అని పూజా వివరించింది. ఫేక్ అకౌంట్లను నేను అస్సలు పట్టించుకోను: ఇక సోషల్ మీడియాలో కనిపించే అకౌంట్లలో చాలావరకు నిజమైనవి కావని, అవన్నీ ఫేక్ అకౌంట్లు అని కొట్టిపారేసింది. కేవలం తనను మానసికంగా ఇబ్బంది పెట్టడానికి కొందరు ఇలాంటి పనులు చేస్తుంటారని, వాటి వల్ల తన కెరీర్ ఆగిపోదని తేల్చి చెప్పింది. నటిగా తన పని తాను చేసుకుంటూ వెళ్తానని స్పష్టం చేసింది. చేతినిండా క్రేజీ ప్రాజెక్టులు.. మళ్లీ ఫామ్‌లోకి: ఒకప్పుడు టాలీవుడ్‌ను ఏలిన ఈ స్టార్ హీరోయిన్‌కు ప్రస్తుతం మంచి సక్సెస్ అవసరమే. అయితే ఆమె చేతిలో ఇప్పుడు క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. 'భగవంత్ కేసరి' రీమేక్ అయిన 'జన నాయకుడు' సినిమాలో పూజ నటిస్తోంది. అలాగే దుల్కర్ సల్మాన్‌తో ఒక మంచి లవ్ స్టోరీ చేస్తోంది. వీటన్నిటితో పాటు లారెన్స్ దర్శకత్వంలో రాబోతున్న 'కాంచన 4' లో కెరీర్‌లోనే మొదటిసారి హారర్ క్యారెక్టర్ చేయబోతోంది. ఈ సినిమాలతో ఆమె మళ్లీ సక్సెస్ ట్రాక్ ఎక్కడం ఖాయం అనిపిస్తోంది. ట్రోలర్స్ ఎంత నెగెటివిటీ స్ప్రెడ్ చేసినా, పూజా హెగ్డే మాత్రం ఎంతో కాన్ఫిడెంట్‌గా సమాధానం ఇచ్చింది.

## 2027 - 2028 సీజన్ : బాక్సాఫీస్ వార్‌లో ఎదురే లేని ఐకాన్!



అటు బాలీవుడ్, ఇటు హాలీవుడ్ నుంచి కొన్ని క్రేజీ సినిమాలు బరిలో ఉన్నా.. ఈ సీజన్‌లో ఐకాన్ స్టార్‌కు ఎదురే లేదని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పాన్ ఇండియాలో బాక్సాఫీస్ రికార్డులను బ్రేక్ చేయడంలో పుష్పరాజ్ చూపించిన స్పీడ్ ని ఇప్పట్లో మార్కెట్ వర్గాలు అంత తేలిగ్గా మర్చిపోవు. 2024-25 సీజన్ అంతా పుష్పరాజ్ రికార్డుల గురించే చర్చ సాగింది. అయితే మరోసారి ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హవా గురించి చర్చ ఎప్పుడు మొదలవుతుంది? అంటే కచ్చితంగా అది 2027-28 సీజన్ లో పాజిబుల్ అవుతుందని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఎందుకంటే అల్లు అర్జున్ నటిస్తున్న -రాకా- రిలీజ్ కి ముహూర్తం ఫిక్స్ చేసింది అప్పుడే గనుక. అల్లు అర్జున్ కథానాయకుడిగా, స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో భారీ విజువల్ ఎఫెక్ట్స్ హై-ఎండ్ యాక్షన్ సీక్వెన్స్‌లతో రూపొందుతున్న భారీ ఫిక్షన్ చిత్రం -రాకా- 2027 డిసెంబర్ మొదటి వారంలో ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులకు భారీగా సమయం తీసుకుంటున్న ఈ చిత్రం ఆశించిన విధంగా అన్నీ కుదిరితే బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట కొనసాగిస్తుందని బన్ని అభిమానులు భావిస్తున్నారు. అయితే రాకా హవా సజావుగా కొనసాగాలంటే మంచి రిలీజ్ తో పాటు పోటీ లేకపోవడం కూడా కలిసొస్తుది.

అయితే రాకా రిలీజ్ సమయంలో ధీటైన సినిమా ఏదీ ఇప్పటివరకూ ఫిక్స్ కాకపోవడం ప్రధాన అస్సెట్. అటు బాలీవుడ్, ఇటు హాలీవుడ్ నుంచి కొన్ని క్రేజీ సినిమాలు బరిలో ఉన్నా.. ఈ సీజన్‌లో ఐకాన్ స్టార్‌కు ఎదురే లేదని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బాలీవుడ్ మార్కెట్ విషయానికి వస్తే.. డిసెంబర్ 2027లో రెండు క్రేజీ ప్రాజెక్టులు థియేటర్లలోకి రానున్నాయి. అందులో మొదటిది 2018 నాటి కల్ట్ క్లాసిక్ హారర్ చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న -తుంబాడ్ 2-. సోహమ్ షా, నవాజుద్దీన్ సిద్దికీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ జానపద హారర్ చిత్రం 3 డిసెంబర్ 2027న విడుదల కానుంది. దీనితో పాటు క్రిస్మస్, న్యూ ఇయర్ హాలిడే విండోను టార్గెట్ చేస్తూ రోహిత్ శెట్టి - అజయ్ దేవగన్ కాంబినేషన్‌లో వస్తున్న అవుట్ అండ్ అవుట్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ -గోల్‌మాల్ -5- కూడా పోటీ బరిలో నిలవనుంది. అయితే ఉత్తరాదిన అల్లు అర్జున్‌కు ఉన్న విపరీతమైన మాస్ ఫాలోయింగ్-క్రేజ్ ముందు ఈ రెండు హిందీ సినిమాలు -రాకా- చిత్ర భారీ ఓపెనింగులకు ఎలాంటి అడ్డంకి కాలేవని స్పష్టమవుతోంది. మరోవైపు అదే నెలలో హాలీవుడ్ చిత్రాల నుండి -రాకా-కు గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం ఉంది. 17 డిసెంబర్ 2027న ప్రపంచవ్యాప్తంగా రెండు మోస్ట్ అవైటెడ్ హాలీవుడ్ టెంట్‌పోల్స్ విడుదల కానున్నాయి.

## నైజాంలో బిగ్గెస్ట్ మార్క్ అందుకున్న 'పెద్ది' వసూళ్లు!?




మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్ లో చేసిన అవైటెడ్ చిత్రమే "పెద్ది". మంచి అంచనాలు నడుమ రిలీజ్ కి వచ్చిన ఈ సినిమా రామ్ చరణ్ కెరీర్ లో సెన్సేషనల్ ఓపెనింగ్స్ అందుకొని దుమ్ము లేపింది. ఆల్రెడీ 360 కోట్లకి పైగా రాబట్టిన ఈ సినిమా నైజాం మార్కెట్ లో కూడా సాలిడ్ పెర్ఫామెన్స్ ని కొనసాగిస్తుంది.ఇలా నైజాం మార్కెట్ లో పెద్ది ఏకంగా 50 కోట్ల షేర్ మార్క్ ని అందుకున్నట్టు పి ఆర్ లెక్కలు చెబుతున్నాయి. దీనితో పెద్ది అక్కడ ఏ రేంజ్ లో రన్ అవుతుందో అర్ధం చేసుకోవచ్చు. సో లాంగ్ రన్ లో ఎక్కడ వరకు వెళుతుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి ఏ ఆర్ రెహమాన్ సంగీతం అందించగా జగపతి బాబు, శివ రాజ్ కుమార్ తదితరులు నటించగా వృద్ధి సినిమాస్ బ్యానర్ పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్ తో నిర్మాణం వహించారు.

## 'రావు బహదూర్'.. కంటెంట్ పైనే అతి నమ్మకం?




మన టాలీవుడ్ లో ఉన్నటువంటి ఫైనెస్ట్ అండ్ టాలెంటెడ్ హీరోస్ లో సత్యదేవ్ కూడా ఒకరు. సత్యదేవ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ అవైటెడ్ చిత్రమే 'రావు బహదూర్'. తన ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య దర్శకుడు వెంకటేష్ మహాతో కలిసి చేస్తున్న రెండో సినిమా ఇది కావడంతో మంచి బజ్ నెలకొంది.అయితే ఈ చిత్రం విషయంలో హీరో సహా సూపర్ స్టార్ మహేష్ బాబు కూడా చూపిస్తున్న నమ్మకం చూస్తుంటే కంటెంట్ ని వారు ఏ రేంజ్ లో నమ్ముతున్నారో అర్ధం చేసుకోవచ్చు. రావు బహదూర్ సినిమా కోసం గట్టిగా మాట్లాడుకుంటారు అని ఇండియన్ సినిమా అంటే బాహుబలిఅని ఎలా చెప్తారో వాటి తర్వాత రావు బహదూర్ కూడా చెబుతారు అంటూ సత్యదేవ్ ఇచ్చిన స్టేట్మెంట్ ఇప్పుడు వైరల్ గా మారింది.నిజానికి ఇది చిన్న స్టేట్మెంట్ అయితే కాదు. కేరాఫ్ కంచరపాలెం తో వెంకటేష్ మహా నుంచి వస్తున్న స్ట్రైట్ సినిమా ఇది. సో ఈసారి కూడా కంటెంట్ పై గట్టి నమ్మకాన్ని వారు పెట్టుకున్నారు. కానీ సడెన్ గా ఈ రేంజ్ స్టేట్మెంట్ అంటే కొందరికి అతి నమ్మకం కూడా అనిపించవచ్చు. సో రావు బహదూర్ నిజంగానే ఆ రేంజ్ లో ఉంటుందా అనేది ఈ జులై 3తో తెలిసిపోతుంది.

## కాక్‌టెయిల్ 2 కంటే ముందే కృతి బిగ్ విన్!



వేర ఎక్స్‌ట్రా వాల్యూ లభించింది. అంటే పెట్టుబడిపై 100%కి పైగా రాబడి వచ్చినట్లుగా అంచనా వేస్తున్నారు. కేవలం సినిమాల ద్వారానే కాదు, తెలివైన పెట్టుబడుల ద్వారా కూడా సంపదను పెంచుకోవచ్చని బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనన్ మరోసారి నిరూపించింది. ఇటీవల ఆమె కుటుంబం ముంబై రియల్ ఎస్టేట్ మార్కెట్‌లో చేసిన ఒక డీల్ ఇప్పుడు సినీ, వ్యాపార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దాదాపు పదేళ్ల క్రితం కొనుగోలు చేసిన నాలుగు అపార్ట్‌మెంట్లను అమ్మడం ద్వారా కృతి ఫ్యామిలీ రూ. 4.5 కోట్లకు పైగా లాభాన్ని ఆర్జించినట్లు సమాచారం. కృతి సనన్, ఆమె సోదరి నుపుర్ సనన్, తల్లి గీత సనన్ కలిసి ముంబైలోని అంధేరీ వెస్ట్ ప్రాంతంలో ఉన్న రహేజా క్లాసిక్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లోని నాలుగు అపార్ట్‌మెంట్లను విక్రయించారు. ఈ ఆస్తులను ప్రముఖ ఫిల్మ్‌మేకర్, కాస్టింగ్ డైరెక్టర్ ముకేశ్ ఛబ్రా కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 24, 2026న నాలుగు వేర్వేరు డీల్స్ ద్వారా ఈ లావాదేవీలు పూర్తయ్యాయి. వివరాల ప్రకారం, రెండు పెద్ద అపార్ట్‌మెంట్లు ఒక్కోటి రూ. 3.23 కోట్లకు విక్రయించగా, మరో రెండు చిన్న యూనిట్లు ఒక్కోటి రూ. 1.21 కోట్లకు అమ్ముడయ్యాయి. మొత్తం నాలుగు ఆస్తుల విలువ రూ. 8.9 కోట్లుగా నమోదైంది. అయితే ఈ డీల్‌లో ఇంట్రెస్టింగ్ విషయమేంటంటే, ఈ అపార్ట్‌మెంట్లను సనన్ ఫ్యామిలీ 2013 నుంచి 2017 మధ్య కాలంలో మొత్తం రూ. 4.31 కోట్ల వ్యయంతో కొనుగోలు చేసింది. ప్రస్తుతం అమ్మిన ధరతో పోలిస్తే దాదాపు రూ. 4.6 కోట్ల మేర ఎక్స్‌ట్రా వాల్యూ లభించింది. అంటే పెట్టుబడిపై 100%కి పైగా రాబడి వచ్చినట్లుగా అంచనా వేస్తున్నారు. ఇటీవల కాలంలో సినీ ప్రముఖులు రియల్ ఎస్టేట్ రంగంలో భారీగా పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో కృతి సనన్ కూడా ఆ దిశగా బలమైన అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ నాలుగు అపార్ట్‌మెంట్ల విక్రయం జరిగినప్పటికీ, ఆమె ముంబైలోని ప్రీమియం ప్రాపర్టీల్లో పెట్టుబడులను కొనసాగిస్తోందని సమాచారం. ముఖ్యంగా గతేడాది ముంబైలోని అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో ఒకటైన పాలి హిల్‌లో సముద్ర తీరానికి ఎదురుగా ఉన్న లగ్జరీ డూప్లెక్స్ పెంట్‌హౌస్‌ను రూ. 78 కోట్లకు పైగా వెచ్చించి కొనుగోలు చేసినట్లు వార్తలు వచ్చాయి. ఈ డీల్ అప్పట్లో దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. అంతేకాకుండా అలీబాగ్ ప్రాంతంలో సుమారు 2,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ప్రీమియం ప్లాట్‌ను కూడా కృతి కొనుగోలు చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. దీంతో ఆమె ఇన్వెస్టిమెంట్ ప్లాన్ కేవలం సినీ ఆదాయంపైనే కాకుండా దీర్ఘకాలిక ఆస్తుల నిర్మాణంపైనా దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది. ఇక సినిమాల విషయానికి వస్తే, ప్రస్తుతం కృతి సనన్ నటించిన కాక్‌టెయిల్ 2 రిలీజ్ కు సిద్ధమవుతోంది. ఇటీవల రిలీజైన ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ లభించగా, సినిమా జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒకవైపు వరుస సినిమాలతో బిజీగా ఉంటూనే, మరోవైపు రియల్ ఎస్టేట్ పెట్టుబడుల ద్వారా సంపదను పెంచుకుంటున్న కృతి సనన్ ప్రస్తుతం బాలీవుడ్‌లో అత్యంత తెలివైన సెలబ్రిటీ ఇన్వెస్టర్లలో ఒకరిగా నిలుస్తోంది. ఆమె మొత్తం ఆస్తుల విలువ ప్రస్తుతం రూ. 80 కోట్ల నుంచి రూ. 100 కోట్ల మధ్య ఉండొచ్చని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## నిద్రంటే ఇంత ఇష్టమా?

## టాక్ ఆఫ్ ది టౌన్ గా మారిన డకోటా జాన్సన్ లైఫ్‌స్టైల్!



డకోటా జాన్సన్ తన నిద్ర గురించి మాట్లాడిన తర్వాత అందరూ ఆమెను ఒక వింతగా చూడటం స్టార్ట్ చేశారు. అయితే దీనిపై ఆమె తర్వాత క్లారిటీ ఇచ్చింది. హాలీవుడ్ స్టార్ హీరోయిన్ డకోటా జాన్సన్ తన నిద్ర అలవాట్ల గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా తెగ వైరల్ అవుతున్నాయి. "నా జీవితంలో అన్నిటికంటే నిద్రకే మొదటి ప్రాధాన్యత ఇస్తాను" అని ఆమె ఓ ఇంటర్వ్యూలో ఓపెన్‌గా చెప్పేసింది. వీలు దొరికితే ఏకంగా 14 గంటలు కూడా నిద్రపోతానని ఆమె అనడంతో అందరూ షాక్ అవుతున్నారు. కనీసం 10 గంటలు నిద్రపోకపోతే తాను ఏ పని చేయలేనని డకోటా చెప్పిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఆ వివరాలు చూద్దాం.. వైరల్ అయిన 14 గంటల నిద్ర వెనుక అసలు నిజం: డకోటా జాన్సన్ తన నిద్ర గురించి మాట్లాడిన తర్వాత అందరూ ఆమెను ఒక వింతగా చూడటం స్టార్ట్ చేశారు. అయితే దీనిపై ఆమె తర్వాత క్లారిటీ ఇచ్చింది. ఇక రోజూ రాత్రి పూట తానేమీ 14 గంటలు పడుకోనని, షూటింగులు లేని రోజుల్లో, వీకెండ్స్‌లో మాత్రమే అలా బాగా నిద్రపోతానని సర్దిచెప్పింది. మిగతా రోజుల్లో మామూలు వాళ్ళ లాగే బిజీగా ఉంటానని, దొరికిన ఖాళీ సమయాన్ని మాత్రం నిద్రతో ఫుల్ గా క్యాష్ చేసుకుంటానని నవ్వేసింది. అసలు మనిషికి ఎన్ని గంటల నిద్ర కావాలి?: ఒకప్పుడు మనిషికి 6 నుండి 8 గంటల నిద్ర సరిపోతుందని అనేవారు. కానీ లేటెస్ట్ రీసెర్చ్ ప్రకారం ప్రతి ఒక్కరూ 7 నుండి 9 గంటలు ఖచ్చితంగా పడుకోవాలని డాక్టర్లు చెబుతున్నారు. ఇక డకోటా చెప్పిన 10 గంటల రూల్ కూడా పెద్ద తప్పుకాదని, కొంతమంది శరీర తత్వానికి అంత నిద్ర అవసరమని అంటున్నారు. మన జీవనశైలి, ఆరోగ్యం, జీన్స్ ఆధారంగా ఎవరికి ఎంత నిద్ర కావాలో వాళ్లే డిసైడ్ చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. నిద్ర సరిపోయిందో లేదో తెలుసుకోవడం ఎలా?: మీకు నిద్ర సరిపోతుందో లేదో తెలుసుకోవడానికి ఒక చిన్న ట్రిక్ ఉంది. ఉదయం అలారం లేకుండానే మీ అంతట మీరే లేచి, చాలా యాక్టివ్‌గా, ఫ్రెష్‌గా ఫీలవుతుంటే.. మీకు కావాల్సినంత నిద్ర దొరికినట్లే లెక్క. అలా కాకుండా లేచిన వెంటనే నీరసంగా ఉంటే మాత్రం మీరు ఇంకాస్త ఎక్కువ సమయం పడుకోవాలని అర్ధం. ఇక నిద్రపోయే రూమ్ ఎప్పుడూ చల్లగా, ప్రశాంతంగా ఉండేలా చూసుకుంటే మంచి నిద్ర పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555